## క్లుప్తంగా

### పెండింగ్ కేసుల వివరాలు అందించాలి



న్యాయమూర్తులతో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

కంబాలచెరువు: జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ఆమె కార్యాలయంలో శనివారం న్యాయమూర్తులతో సమావేశమయ్యారు. వచ్చేనెల 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక మొత్తంలో రాజీయోగ్యమైన అన్ని సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వారితో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను గుర్తించి ఆ జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, ఎక్సైజ్ పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. డిసెంబర్ 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించేందుకు పెండింగ్‌లో ఉన్న ఎక్సైజ్ కేసుల వివరాలు, రాజీ పడదగిన కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి, జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ పి.సోమశేఖర్, కాకినాడ జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ జి.ప్రేమ్ కాజల్, తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి



అంగన్‌వాడీ కేంద్రంలో రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న జక్కంపూడి కిరణ్

రాజమహేంద్రవరం రూరల్/మధురపూడి: రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని రాష్ట్ర ఆహార సలహా కమిషన్ సభ్యుడు జక్కంపూడి కిరణ్ అన్నారు. జిల్లాలో ఆయన రెండవ రోజు శనివారం అధికారులతో కలిసి రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలోని సంజీవ్ నగర్, రూరల్ మండలంలోని కోలమూరు, కోరుకొండ మండలంలోని గాడాలలోని అంగన్‌వాడీ కేంద్రాలను, ఎండీఏ వాహనాల ద్వారా పీడీఎస్ బియ్యం పంపిణీ విధానాన్ని తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం బూరుగుపూడిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. కడియం మండలం మేకలదిబ్బ దగర ఉన్న బాలుర వసతి గృహం నుంచి పిల్లలకు భోజనం సరిగ్గా అందించడం లేదని, ప్రతి రోజు పెట్టిన భోజనం సరిపోవడం లేదని, రుచిగా ఉండడం లేదని విద్యార్థులు జక్కంపూడి కిరణ్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించి వార్డెన్‌పై పలు చర్యలు తీసుకోవాలని బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి రమేష్‌ను వెంటనే ఆదేశించగా రెండు గంటల సమయంలోనే వార్డెన్ బాధ్యతను నుంచి తొలగించి ఇంకొకరిని నియమిస్తూ ఉత్తర్వులు అందించారు. గాడాలలో ఎండీఏ వాహనం ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న పీడీఎస్ బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.

### ప్రతినెలా 20న సమావేశం

సీటీఆర్ఐ: పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెలా 20వ తేదీన పెన్షన్ అసోసియేషన్ సభ్యులతో ట్రెజరీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తామని సహాయ ఉప ఖజానా అధికారి కేపీ విహారి తెలిపారు. స్థానిక డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో శనివారం పెన్షన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పింఛన్‌దారులందరూ లైఫ్ సర్టిఫికెట్‌ను జనవరి నుంచి మాత్రమే సమర్పించాలన్నారు. ప్రతి సోమవారం మధ్యాహ్నం పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించడానికి సమయాన్ని కేటాయించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎస్టీవో సుజాత తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధుడి అనుమానాస్పద మృతి

కంబాలచెరువు: స్థానిక గౌతమీ జీవకారుణ్య సంఘంలోని వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటనపై మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. కాకినాడకు చెందిన ఎం.నాగేశ్వరరావు (85)కు భార్య చనిపోయింది. రెండేళ్ల క్రితం అతడిని కుమార్తె కుమారి గౌతమీ జీవకారుణ్య సంఘంలో చేర్పించింది. అయితే నాగేశ్వరరావు ఈ నెల మూడో తేదీన వాంతులు చేసుకోవడంతో ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. ఈ విషయాన్ని గౌతమీ జీవకారుణ్య సంఘం నిర్వాహకులు కుమార్తెకు తెలిపారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అయితే తన తండ్రి వద్ద దుర్వాసన వస్తుందనే అనుమానంతో కుమార్తె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగనన్న సురక్షతో మెరుగైన వైద్యం

- డాక్టర్ అనసూరి పద్మలత
- వైద్యశిబిరాల్లో పలువురికి సేవలు



బొమ్మూరు వైద్యశిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ పద్మలత





కడియపుసావరంలో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్

రాజమహేంద్రవరం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందుతోందని వైఎస్సార్ సీపీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మలత అన్నారు. బొమ్మూరు-2 గ్రామ సచివాలయం పరిధిలో సోమనవారితోట విలేజ్ హెల్త్‌క్లినిక్‌లో శనివారం జరిగిన వైద్యశిబిరాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మలత మాట్లాడుతూ పేదల గడప వద్దకే వైద్యాన్ని చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. స్పెషలిస్టు వైద్యులు శ్రీహర్షిత, సాయి మనోజ్ఞ, ధవళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.సుధాకర్, వైద్యులు జి.రోహిత, ఈ.నాగదేవి వైద్యసేవలు అందించారు. ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 546 మంది వైద్యసేవలను వినియోగించుకోగా, 11 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్.శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌టీయుసీ జిల్లా అధ్యక్షుడు ముద్దాల అను, రాష్ట్ర శెట్టిబలిజ,గౌడ,ఈడిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను, సచివాలయ కన్వీనర్లు సోమన శ్రీనివాస్, మత్సేటి శివ, పాలేటి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు యెనుముల త్యాగరాజు, మాజీ ఉప సర్పంచ్ దాకే శ్రీను, పార్టీ నాయకులు ఎలుగొండ లక్ష్మి, తోడేటి రాజా పాల్గొన్నారు.

**553 మందికి వైద్యసేవలు**

కడియం: కడియపుసావరం సచివాలయం -1లో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 553 మందికి వైద్యసేవలందించారు. నలుగురిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రిలకు రిఫరల్ చేశారు. ముందుగా శిబిరాన్ని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాడాల విష్ణుచక్రవర్తి, సచివాలయ కన్వీనర్లతో కలిసి ప్రారంభించారు. స్పెషలిస్టు వైద్యులు పి.శివకుమార్, శ్రీకాంత్



కడియపుసావరంలో చందన చేయూత ట్రస్టు ఆధ్వర్యంలో భోజనం వితరణ

రెడ్డి, డెంటిస్టులు మేఘన, వైశాలి, పీహెచ్‌సీ వైద్యులు మణిజ్యోతి, నాగసాయిమౌర్య, జి.స్వరూప వైద్యసేవలందించారు. ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ రాజేష్ కంటిపరీక్షలు నిర్వహించి నలుగురికి కళ్లజోళ్లు అందించారు. చందన చేయూత ట్రస్టు ఆధ్వర్యంలో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్.. రోగులకు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.సుజాత, ఈవోపీఆర్‌అండ్‌ఆర్డీ వాణి, పంచాయతీ కార్యదర్శి విజయరాజు, ఎంపీటీసీ సాపిరెడ్డి దుర్గా కామేష్, మాజీ సర్పంచ్ సాపిరెడ్డి సూరిబాబు, పేకేటి పెద్ద కాపు, తోరాటి నాగేశ్వరరావు, వాసంశెట్టి రాము, వి.దేవానందం, సత్తిబాబు, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జగన్మాత అనుగ్రహంతోనే విజయం



ఎంపీ భరత్ రామ్‌ను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సీటీఆర్ఐ: జగన్మాత అనుగ్రహం వల్లనే ఇంత చక్కని ఆలయం నిర్మించగలిగారని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ వీప్, ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక లింగంపేట, కొత్తరోడ్డు వాంబే గృహాల వద్ద శనివారం జరిగిన విజయదుర్గమ్మ, గణపతి శివలింగ ప్రతిష్ఠా మహోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ కర్తలు పడాల వెంకటేష్, శివలక్ష్మి దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రాంతంలో ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. నగరంలో ప్రధాన డ్రైనేజీలను నూతనంగా నిర్మిస్తున్నామని, చాలా వరకూ నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు.

## మర్యాదపూర్వకంగా..



కలెక్టర్ మాధవీలతకు మొక్క అందజేస్తున్న శ్రీనివాస్

సీటీఆర్ఐ: కేంద్ర సహకారశాఖ రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ఎన్‌టీ శ్రీనివాస్ శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ మాధవీలతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సహకారశాఖ ఆదేశాలకు అనుగుణంగా సహకార సంస్థల ఆర్థిక బలోపేతానికి, సభ్యుల భాగస్వామ్యాన్ని పెంచడానికి అవగాహన సదస్సుల నిర్వహణలో భాగంగా జిల్లాకు వచ్చినట్టు తెలిపారు. ఆయన వెంట డీసీసీబీ జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, సీసీ డీవీ సూర్యం ఉన్నారు.

# ఆర్టీసీ డోర్ డెలివరీపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్రంలో ఎంపిక చేసిన 84 పట్టణాల్లో 10 కిలోమీటర్ల పరిధిలో 50 కేజీల వరకూ డోర్ డెలివరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ షబ్నం కోరారు. ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాలను పురస్కరించిన శనివారం నగరంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఇతర రవాణా సంస్థలు ఇవ్వలేనంత అత్యంత చౌకధరలతో, కేవలం గంటల వ్యవధిలో రాష్ట్రం నలుమూలలకు డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. ఔత్సాహిక యువతను ప్రోత్సహించేందుకు ఫ్రాంఛైజీలు అందజేస్తున్నామన్నారు. నగర పరిధిలో రూ. 5 వేలు, మున్సిపాలిటీలలో రూ.2,500, గ్రామ పరిధిలో రూ.వెయ్యి ఆర్టీసీకి చెల్లించి తమ వ్యాపారంలో భాగస్వాములు కావచ్చున్నారు. కార్యక్రమంలో మాధవ్ ఏటీఎం (కమర్షియల్), కొవ్వూరు, గోకవరం, నిడదవోలు ఆర్టీసీ డిపో మేనేజర్లు, గ్యారేజీ సిబ్బంది, అసోసియేషన్ నాయకులు, హమాలీలు పాల్గొన్నారు.

# తప్పులు లేకుండా ఓటర్ల జాబితా



బీఎల్‌ఓకు సూచనలిస్తున్న కలెక్టర్ మాధవీలత, చిత్రంలో ఆర్డీఓ చైత్రవర్షిణి



సీటీఆర్ఐ సమీపంలోని పాఠశాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్న బీఎల్వో కరుణశ్రీ

- కలెక్టర్ మాధవీలత
- ప్రత్యేక ఓటు నమోదు కేంద్రాల పరిశీలన

రాజానగరం: ఎటువంటి తప్పిదాలకు తావులేకుండా ఓటర్ల జాబితాలను తయారుచేయడంలో కీలక బాధ్యత బీఎల్‌ఓలదేనని కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలోని మూడు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ల నమోదు ప్రక్రియను శనివారం ఆమె పరిశీలించి, సిబ్బందికి సూచనలిచ్చారు. జాబితాలో కచ్చితంగా ఆయా ఓటర్ల ఫొటోలు అప్‌లోడ్ చేయాలన్నారు. ఓటరు నమోదు, సవరణలకు ఫారమ్ 6, ఫారమ్ 8లలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారని సిబ్బందిని ప్రశించి, వివరాలు తెలుసుకున్నారు. డూప్లికేట్ ఓటర్లతో పాటు మరణించిన వారు జాబితాలో లేకుండా శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్పెషల్ క్యాంపెయిన్ అయిన తరువాత ఒకటికి రెండుసార్లు పరిశీలన చేసుకుని, తుది జాబితాను తయారు చేయాలన్నారు. కలెక్టర్ వెంట రాజమహేంద్రవరం ఆర్డీఓ చైత్రవర్షిణి, రాజానగరం తహసీల్దార్ పవన్ కుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ దినేష్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం నగరంలోని 232 పోలింగ్ కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఆదివారం కూడా కొనసాగుతుందని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అభినయకు జీజీహెచ్ ద్వారా మందులు

రాజమహేంద్రవరం రూరల్: పాలమాటి రాజభూషణం, ప్రత్యూష దంపతుల పాప అభినయకి అవసరమైన మందులను అందించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ ప్రియాంకను ఆదేశించారు. శనివారం రాత్రి పాలమాటి ప్రత్యూష తన భర్త రాజభూషణం, పాప అభినయను కలెక్టరు కార్యాలయానికి తీసుకువచ్చి తమ వాస్తవ పరిస్థితులను విన్నవించారు. ఈ మేరకు కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ ఆస్పత్రిలో పాప ఆరోగ్యానికి సంబంధించిన మందులు ఇప్పించాలని ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్‌ను ఆదేశించారు. అనంతరం పాలమాటి రాజభూషణం తాను పదవ తరగతి, ఐటీఐ చదువుకున్నానని ప్రస్తుతం కూలిపని చేసుకుంటున్నానని, ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కలెక్టర్‌ను కోరగా, కలెక్టర్ స్పందిస్తూ అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఇటీవల నిడదవోలు పర్యటన సందర్భంగా పాప వైద్య ఖర్చుల కోసం రూ.5 లక్షలు మంజూరు చేశారని కలెక్టర్ తెలిపారు.

# అభివృద్ధికి అవినీతే పెద్ద అవరోధం



హుకుంపేటలో మాట్లాడుతున్న విజిలెన్స్ డీఎస్పీ ముత్యాల నాయుడు



కాతేరు వ్యవసాయ కళాశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీన్ శ్యామ్‌రాజ్ నాయక్

రాజమహేంద్రవరం రూరల్: ఆర్థిక, రాజకీయ, సాంఘిక అభివృద్ధికి అవినీతి పెద్ద అవరోధంగా మారిందని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ పి.ముత్యాల నాయుడు అన్నారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల కార్మికులు, ప్రజలు సమష్టి కృషితో అవినీతి నిర్మూలనకు కృషిచేయాలన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా హుకుంపేటలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ కుమార్ విశ్వజిత్ ఆదేశాల మేరకు ఇన్‌చార్జి ఎస్పీ కె.కుమార్ ఆధ్వర్యంలో ఆరవరోజు 'అవినీతి వద్దని చెబుదాం – జాతికి అంకితమవుదాం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. డీఎస్పీ ముత్యాల నాయుడు మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించి తద్వారా దేశాభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**కఠినంగా వ్యవహరించాలి**

రాజమహేంద్రవరం రూరల్: అవినీతిని అరికట్టే విషయంలో కఠినంగా వ్యవహరించాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ చవాన్ శ్యామ్ రాజ్ నాయక్ పేర్కొన్నారు. జాతీయ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో కాతేరులోని వ్యవసాయ కళాశాలలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్యామ్‌రాజ్ నాయక్ మాట్లాడుతూ జీరో కరప్షన్ కోసం ప్రజలకు విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా అవినీతి రహిత సమాజం కోసం సమష్టంగా పోరాడాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ విజయ శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# దంత సమస్యలపై అవగాహన అవసరం



జిల్లా నూతన కమిటీ సభ్యులు

రాజమహేంద్రవరం రూరల్: దంత సమస్యలపై పీఎంపీ వైద్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని లూసిడ్ డెంటల్ క్లినిక్ వైద్యులు డాక్టర్ దాల్ సింగ్ సూచించారు. హుకుంపేటలోని గోదావరి రుచులు కాన్ఫరెన్స్ హాల్లో కమ్యూనిటీ పారామెడిక్స్ – ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం శనివారం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ల రాంబాబు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో డాక్టర్లు దాల్‌సింగ్, కట్టా శ్రీనివాసరెడ్డి, కలిసిపూడి సందీప్, ఎస్.సుశ్రుష, కె.సాయిదత్త తదితరులు పీఎంపీ సభ్యులకు దంత సమస్యలపై అవగాహన కల్పించారు.

**పీఎంపీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

ముఖ్య అతిథిగా హాజరైన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు కమ్యూనిటీ పారామెడిక్స్ – ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా నూతన కమిటీకి ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు, రాష్ట్ర ముఖ్య సలహాదారులు నిడమర్తి జయసూర్య అసోసియేషన్ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బళ్లా శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శిగా పి.దేవానందం, కోశాధికారిగా పి.అప్పారావు (చిన్ని) ఎన్నికయ్యారు. మిగిలిన కార్యవర్గాన్ని తదుపరి సమావేశంలో ఎన్నుకోవాలని తీర్మానం చేసినట్టు మండల అధ్యక్షుడు రెహమాన్ ఖాన్ తెలిపారు. అనంతరం సభ్యులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు. కార్యక్రమంలో మట్టా రమేష్, బుడ్డిగ అప్పారావు, ప్రసాద్ బాబు, పవన్ కుమార్, ఎస్.భాస్కర్, కుంచే వినోద్, ఎం.నాగేశ్వరరావు, ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించాలి

రాజమహేంద్రవరం రూరల్: సార్వత్రిక ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై భారత ఎన్నికల సంఘం పలు సూచనలను జారీ చేసిందని రూరల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ అన్నారు. ఓటర్లు పోలింగ్ స్టేషన్‌లోకి ప్రవేశించడానికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను ముందుగానే గుర్తించాలన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం ఏఈఆర్వో, ఈఆర్వో, పోలీసు అధికారులతో ఆయన సమీక్షించారు.

## 3,379 మందికి వైద్యసేవలు

రాజమహేంద్రవరం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా 27వ రోజు శనివారం జిల్లా వ్యాప్తంగా ఆరు వైద్య శిబిరాలు నిర్వహించినట్లు డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, నోడల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక తెలిపారు. వీటిలో 3,379 మంది వైద్యసేవలు పొందగా, 43 మందిని మెరుగైన చికిత్స కోసం ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు రిఫర్ చేశామన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన

రాజమహేంద్రవరం రూరల్: పిడింగొయ్యి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను శనివారం జిల్లా నీటియాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ జగదాంబ పరిశీలించారు. సచివాలయం దగ్గర నిర్మిస్తున్న రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే మెత్తుల గోపాలకృష్ణ పొలంలో ఉపాధి పథకంలో వేసిన కొబ్బరి మొక్కలను పరిశీలించారు.

# స్వామి కల్యాణం.. కనుల వైభవం

- ఘనంగా ఉమా మార్కండేయేశ్వర స్వామి కల్యాణోత్సవాలు
- 10వ తేదీ వరకూ వివిధ చోట్ల నిర్వహణ



స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

సీటీఆర్ఐ: ఉమా మార్కండేయేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అయితే ఈ కల్యాణానికి ఒక విశిష్టత ఉంది. ఆలయం లోపల కాకుండా రాజమహేంద్రవరం, నామవరం, రాజానగరం వంటి పలు చోట్ల ప్రజల మధ్య ఈ వేడుక నిర్వహిస్తున్నారు. సనాతన హిందూధర్మ పరిరక్షణ కోసం, సమాజంలో ఆధ్యాత్మికమైన ఐక్యత కోసం, భక్తుల చెంతకే భగవంతుడి దర్శన భాగ్యం కల్పించాలని ఉమా మార్కండేయేశ్వరస్వామి వారి ధర్మప్రచార వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేవదాయ ధర్మదాయ శాఖ, ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో శనివారం నుంచి ఈనెల 10వ తేదీ వరకూ ధర్మ ప్రచార వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. స్టేడియం రోడ్డులోని మంగళవారపేటలో స్వామి వారి కల్యాణం నిర్వహించారు. అంతకు ముందు ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా తయారు చేసిన రథంలో ఊరేగింపుగా అక్కడికి తీసుకువెళ్లారు. రథం వెంట స్వామి వారి భక్తులు తరలివెళ్లారు.

**కల్యాణోత్సవాలు జరిగే ప్రాంతాలు**

ఆదివారం పాత నామవరం సెంటర్‌లో, 6వ తేదీ సోమవారం అప్సర థియేటర్ సమీపంలోని శ్యామలాంబ దేవాలయం వద్ద, 7వ తేదీన రాజానగరంలోని తూర్పుగానుగూడెం, 8న వీఎల్‌పురంలోని దుర్గాదేవి ఆలయం వద్ద, 9న అన్నపూర్ణమ్మపేట రామాలయం వీధిలో, 10న రెల్లిపేటలోని కుంచెమాంబ ఆలయం వద్ద స్వామి వారి కల్యాణోత్సవాలు నిర్వహించనున్నారు.

# అన్నివర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలు

- ఏపీజీఅండ్‌బీసీ చైర్మన్ చందన నాగేశ్వర్
- పిడింగొయ్యిలో భవనాల ప్రారంభం



పిడింగొయ్యి సచివాలయం-4 భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న చందన నాగేశ్వర్

రాజమహేంద్రవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. శనివారం పిడింగొయ్యి గ్రామ సచివాలయం- 1 పరిధిలోని రైతుభరోసా కేంద్రం, గ్రామ సచివాలయం-2 పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్, గ్రామసచివాలయం-4 పరిధిలోని సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన సచివాలయం, వలంటీర్ వ్యవస్థలతో పేదల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు వచ్చి చేరుతున్నాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సంపత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ముదునూరి రూప్‌చంద్, రాష్ట్ర శెట్టి బలిజ, గౌడ, ఈడిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను, మాజీ ఎంపీపీ రేలంగి వీర వెంకట సత్యనారాయణ, హుకుంపేట సొసైటీ చైర్‌పర్సన్ బొప్పన సుబ్బారావు, సచివాలయ కన్వీనర్లు చీరారాజు, పడాల వీరరాఘవరెడ్డి, మారిశెట్టి వెంకన్న, వేముల ఏసుబాబు, సుందరపల్లి అనిల్, మల్లవరపు అన్వేష్, ఇబ్రహీం బాషా, కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

- శరవేగంగా రోడ్లు, డ్రైనేజీల పనులు
- గడప గడపకూలో సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్



మహిళతో మాట్లాడుతున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: మౌలిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. 10వ డివిజన్‌లో ఇన్‌చార్జి ఆరే చిన్ని, గౌరీ శంకర్ ఆధ్వర్యంలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో ప్రతిపాదిత రోడ్లు, డ్రైనేజీలను సత్వరం పూర్తి చేసేందుకు చర్యలు చేపడున్నారన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ఏ రాష్ట్రంలోని లేని పథకాలను జగనన్న ప్రవేశపెట్టి, ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకుడు అయ్యారన్నారు. ఆయనకు ప్రజలందరూ సంపూర్ణ మద్దతు అందించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన నీటితో సంపూర్ణ ఆరోగ్యం

రాజమహేంద్రవరం రూరల్: స్వచ్ఛమైన నీరు ఆరోగ్యానికి చాలా ముఖ్యమని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. శనివారం పిడింగొయ్యి వెంకటగిరిలో స్వామి వివేకానంద సేవాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేద్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆంధ్రాబ్యాంక్ శతజయంత్యుత్సవాల సందర్భంగా రాజమహేంద్రవరం రీజియన్ బహుకరించిన ఆర్వో ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఆంధ్రాబ్యాంక్ రిటైర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు బీవీ.కొండలరావు మాట్లాడుతూ 100 సంవత్సరాల నుంచి ఆంధ్రాబ్యాంక్ దేశవ్యాప్తంగా అందించిన సేవలు అందరికి పరిచయమేనన్నారు. విశ్రాంత జనరల్ మేనేజర్ జి.మల్లేశ్వరరావు, ఐఎస్ఎన్ రాజు, చిలుకూరి రామకృష్ణ, వెన్నాటి సూర్యారావు, పీవీ రావు, మోహన్, రాజు మాట్లాడారు. వివేకానంద సేవాభారతి కార్యదర్శి ఈరంకి రఘుభూషణ్, అధ్యక్షుడు బొప్పన బ్రహ్మాజీ, వ్యవస్థాపక అధ్యక్షులు ఈరంకి సత్యానందమూర్తి తదితరులు పాల్గొన్నారు.